aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
ఆదివారం
19-04-2026 సంపుటి : 01 సంచిక : 28 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



## గెలిచే మ్యాచ్‌లో ఓడిన చెన్నై..

- సన్ రైజర్స్ హైదరాబాద్ మూడో విజయం
- ఉప్పల్‌లో సీఎస్కేపై థ్రిల్లింగ్ విక్టరీ
- పోరాడి ఓడిన చెన్నై సూపర్ కింగ్స్

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 ( మహాప్రభ )
ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ మూడో విక్టరీ నమోదు చేసింది. శనివారం హైదరాబాద్‌లోని ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠ మ్యాచులో 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి.. 194 రన్స్ చేసింది ఆరెంజ్ ఆర్మీ. ఆ తర్వాత సీఎస్కేను 184 పరుగులకే పరిమితం చేసింది.195 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. 10 ఓవర్లలో 111/3తో నిలిచి ఈజీగా గెలిచేలా కనిపించింది. కానీ ఇక్కడే సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్‌ను మలుపు తిప్పారు. గత మ్యాచులో రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచులో అద్భుత ప్రదర్శన చేసిన ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు.. ఈ మ్యాచులోనూ అదే రిపీట్ చేశారు. చివరి ఓవర్లలో కట్టుదిట్టంగా బంతులేశారు.ముఖ్యంగా చివరి ఓవర్లో ప్రఫుల్ హింగే .. మ్యాచ్ విన్నింగ్ స్పెల్ వేశాడు.

-మిగతా 3 లో

## అమ్మలారా.. బిడ్డలారా నన్ను
# క్షమించండి

### స్వార్థపూరిత పార్టీలు మీ హక్కులను హరించాయి..!

- మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి భ్రూణహత్యే
- కాంగ్రెస్,ఎస్పీ, తృణమూల్, డిఎంకెలదే ఈ బాధ్యత
- కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు
- అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం
- రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం
- ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు... మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు
- జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోడీ ఘాటు విమర్శలు



న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 ( మహాప్రభ )
భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు.

-మిగతా 3 లో



### తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన
# తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన

జగిత్యాల ఏప్రిల్ 18 ( మహాప్రభ )
బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు.

-మిగతా 3 లో

## మహిళలకు
# విపక్షాలు వ్యతిరేకం

- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినెట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

3 లో



## మహిళా బిల్లు పేరుతో
# డీలిమిటేషన్ కుట్ర

- మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉంది
- తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయి
- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్

3 లో



## మహిళా రిజర్వేషన్‌లో
# చిత్తశుద్ధి లేదు




### బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం

- చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ( మహాప్రభ )
మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం

-మిగతా 3 లో



### తెలంగాణలో పెరుగుతున్న
# ఉష్ణోగ్రతలు

- కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత
- నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు
- ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం

హైదరాబాద్ ఏప్రిల్ 18 ( మహాప్రభ )
:తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎప్రిల్ తెలంగాణలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5

-మిగతా 3 లో




## అమెరికా యూ టర్న్..

- రష్యా నుంచి చమురు కొనేందుకు మళ్లీ అనుమతి..
- ఇండియాకు ఊరట

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 ( మహాప్రభ )
చమురు సంక్షోభంతో ఇబ్బంది పడుతున్న దేశాలకు ఊరటనిచ్చేలా అమెరికా నిర్ణయం తీసుకుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు ఇతర దేశాలకు అమెరికా అనుమతినిచ్చింది. ఇది ఇండియా సహా అనేక దేశాలకు ఊరట కలిగించే విషయం. గతంలోనే రష్యా నుంచి చమురు కొనుగోలుపై ఆంక్షల్ని అమెరికా విధించింది. అనంతరం ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఆంక్షల్ని సడలించింది. తిరిగి మళ్లీ ఆంక్షలు విధించింది.ఇప్పుడు మళ్లీ యూటర్న్ తీసుకుని, రష్యా నుంచి చమురు కొనుగోలుకు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ శు క్రవారం రాత్రి ఆదేశాలు

-మిగతా 3 లో

# పునర్వికకు పునర్జన్మ

- నూరేళ్లు జీవించు చిట్టితల్లీ
- ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం



అమరావతి, ఏప్రిల్ 18 ( మహాప్రభ )
అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న

-మిగతా 3 లో


### చట్ట పరిశీలనకు లోబడే
# మతాచారాలు!

- శబరిమల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ( మహాప్రభ )
మత విశ్వాసాలకు సంబంధించిన విషయాలపై నిర్ణయాలు తీసుకునేటప్పుడు న్యాయమూర్తులు వ్యక్తిగత మత విశ్వాసాలకు అతీతంగా వ్యవహరించాలని, మనస్సాక్షి స్వేచ్ఛ, విస్తృత రాజ్యాంగ చట్రం ద్వారా మార్గనిర్దేశం పొందాలని సుప్రీంకోర్టు తెలియచేసింది.

-మిగతా 3 లో



## రాజ్యాంగ సవరణ బిల్లు
# వీగిపోవడం ఆనందం

- దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు
- వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా స్టాలిన్ వెల్లడి

చెన్నై ఏప్రిల్ 18 ( మహాప్రభ )
లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. నేను ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా

-మిగతా 3 లో

# ఆర్ఎస్ఎస్ ఉత్సవాలకు కేంద్రం నిధులు

**మీడియా ప్రకటనలకు రూ76 లక్షలు**



**న్యూఢిల్లీ: ఏప్రిల్ 18 ( మహాప్రభ )**
ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు కేంద్ర సాంస్కృతిక శాఖ 76 లక్షల రూపాయల నిధులు వెచ్చించింది. సహ చట్టం ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రింట్ మీడియా సంస్థలకు ప్రకటనలు ఇచ్చేందుకు ఆ శాఖ ఈ మొత్తాన్ని ఖర్చు చేసింది. సామాజిక కార్యకర్త అజయ్ బాసుదేవ్ సమాచార హక్కు చట్టం కింద ఈ వివరాలను ఈ నెల 13న పొందారు. దీనిపై సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ వివరణ ఇచ్చారు. నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ గుర్తించిన సంస్థల వార్షికోత్సవాలు, శతాబ్ది ఉత్సవాలను కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్వహించడం మామూలేనని చెప్పారు.

# సీఈసీ తొలగింపునకు మళ్లీ విపక్షాల నోటీస్!



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 ( మహాప్రభ )**
తమ మునుపటి నోటీసులు తిరస్కరణకు గురైనప్పటికీ వెరవకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ తాజా ప్రయత్నానికి విపక్షాలు సిద్ధమవుతున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇందుకోసం పలు విపక్ష పార్టీల నాయకులు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అలాగే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాది పార్టీ, డీఎంకే సహా వివిధ పార్టీలకు చెందిన కనీసం ఐదుగురు సీనియర్ ఎంపీలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించేందుకు కొత్త నోటీస్ ముసాయిదాను రూపొందించే పనిలో ఉన్నారు.

# రద్దయిన నోట్లపై గైడ్‌లైన్స్ అవాస్తవం..

**కేంద్రం ప్రకటన**




**న్యూఢిల్లీ ఏప్రిల్ 18 ( మహాప్రభ )**
కేంద్ర ప్రభుత్వం గతంలో రద్దు చేసిన కరెన్సీ నోట్లను మార్చుకోవడానికి రిజర్వ్ బ్యాంకు కొత్త మార్గదర్శకాలను జారీ చేసిందని వచ్చిన వార్తా కథనాన్ని కేంద్ర ప్రభుత్వం శనివారం ఖండించింది. ఆ వార్తలో నిజం లేదని, ఆర్‌బీఐ అలాంటి ప్రకటన ఏదీ చేయలేదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకి చెందిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలిపింది. అటువంటి సమాచారాన్ని పంచుకునే ముందు విశ్వసనీయ వర్గాల నుండి ధ్రువీకరించుకోవాలని పీఐబీ పౌరులకు సూచించింది. తప్పు దారి పట్టించే లేదా వక్రీకరించిన కంటెంట్‌ను తమకు నివేదించాలని కూడా ప్రజలను కోరింది. రద్దు చేసిన రూ. 500, 1000 నోట్లను మార్చుకునేందుకు ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలను జారీ చేసినట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

**సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, బీసీ జేఏసీ చైర్మన్, సతీష్ కుమార్ గౌడ్, బీసీ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ అనంతుల రామ్మూర్తి గౌడ్, ఎంబిసి సంఘం అధ్యక్షుడు బడేసబ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ మేధావుల సమావేశం**




**హైదరాబాద్ 18 ఏప్రిల్ ( మహాప్రభ )**
దేశంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయి బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నాయి అన్నారు బీజేపీ తలపెట్టిన,జనాభా గణనలో అన్ని కులలకు ప్రాతినిధ్యం కల్పించి బీసీలకు కాలం ఏర్పాటు చేయకపోవడంలో అర్థం ఏమిటని అలాగే మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోట కల్పించక పోవడం ఏమిటని చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోవడం ఏమిటని బీజేపీ వైఖరిని అందరూ మేధావులు ప్రశ్నించారు అలాగే ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ను తుంగలో తొక్కారు అని 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలను మోసం చేసిందని బీసీలను రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని చెప్పారు బీసీలకు రాజ్యాధికారం రావాలంటే ప్రతి బీసీ పోరాటానికి సిద్ధంగా ఉండాలని బీసీ మేధావులు ,నారా గౌని, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మేకపోతుల నరేందర్ గౌడ్, ఎం.బి.సి.సంఘం అధ్యక్షుడు బడే సాహెబ్, జాతీయ జేఏసీ చైర్మన్, ముద్దగౌని సతీష్ గౌడ్, పొలిటికల్ జేఏసీ నేత, బైరూ,శేఖర్, ఉస్మానియా జేఏసీ చైర్మన్, సాంబశివ గౌడ్, చపర్తి, కుమార్,దప్పుకలమండలి, కన్వీనర్ స్వామి, మదు,జీవన్, కిరణ్, రాకీ, రాజశేఖర్, రఘురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎండిపోతున్న వరి పంటలు

**ఆదుకోవాలని డిండి ఆయకట్టు రైతుల ఆవేదన: మల్లేష్ యాదవ్**





**దేవరకొండ ఏప్రిల్ 18 ( మహాప్రభ )**
నియోజకవర్గంలోని ప్రస్తుత యాసంగి సీజన్‌లో డిండి ఆయకట్టు పరిధిలోని రైతులు సాగు చేసిన వరి పంటలు సాగునీరు అందక గాలిలో దీపాల్లా మారాయి. ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జల మట్టాలు దారుణంగా పడిపోవడంతో బావులు, బోర్లు ఎండిపోయి పొలాలు బీడువారే పరిస్థితి నెలకొందని యువ రైతు టీ. గౌరారం మల్లేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. నమ్ముకున్న బోర్లు, బావులు నీరు లేక వెక్కిరిస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వరి పంట ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. మరో 15 నుండి 20 రోజులలో కోతలు ప్రారంభం కావాల్సి ఉండగా, ఈ కీలక సమయంలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఆరుగాలం కష్టపడి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన పంట కళ్లముందే ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు."కోతకు సిద్ధంగా ఉన్న పంటను కాపాడుకోవడానికి ఈ ఆఖరి దశలో నీరు అందించడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారుఅధికారులు స్పందించి తక్షణమే సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. అని ఆయన తెలిపారు "డిండి ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు ప్రభుత్వం మరియు నీటి పారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించి రైతులకు భరోసా కల్పించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# అక్రమ కేసులు, కక్షసాధింపు రాజకీయాలకు భయపడం..

**-సత్యన్న వెన్నంటే వైఎస్సార్సీపీ శ్రేణులు: కాకాణి పూజిత రెడ్డి**
**-రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది.. కార్యకర్తలకు అండగా కిలివేటి సంజీవయ్య, పూజితమ్మ ఘాటు విమర్శలు**



**ఏప్రిల్ 18 తిరుపతి జిల్లా**
**(పెళ్లకూరు మండలం) మహాప్రభ**
చిల్లకూరు గ్రామంలో శనివారం ఉద్విగ్న వాతావరణం నెలకొంది. మాజీ ఎన్డీసీసీబీ ఛైర్మన్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో కలిసి ఆమె సత్యనారాయణ రెడ్డి నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**అక్రమ కేసులతో కక్షసాధింపు**
ఈ సందర్భంగా కాకాణి పూజిత రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికార మదంతో ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని మండిపడ్డారు. "సత్యన్న నిబద్ధత గల నాయకుడు. ఆయనపై పెట్టిన కేసులు పూర్తిగా అక్రమమైనవి. న్యాయస్థానాలపై మాకు నమ్మకం ఉంది, సత్యన్న త్వరలోనే క్లీన్ చిట్‌తో బయటకు వస్తారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు, పార్టీ మీకు అండగా ఉంటుంది" అని ఆమె పిలుపునిచ్చారు.

**రాక్షస పాలనపై ధ్వజం**
మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన నడుస్తోందని, టీడీపీ నాయకుల దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని, న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, సోషల్ మీడియా విభాగం సభ్యులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. "సత్యన్నకు న్యాయం జరగాలి" అంటూ కార్యకర్తలు నినదించడంతో చిల్లకూరు గ్రామం వైఎస్సార్సీపీ జెండాలతో హోరెత్తింది.

# భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు

**-భూగర్భ తవ్వకాలు జరిపే ముందు సి బి యు డి యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి.**
**-రోడ్డు తవ్వకాల విషయంలో ముందస్తు సమాచారం సంబంధిత అధికారులకు అందించాలి.**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.**



**మెదక్ జిల్లా -18ఏప్రిల్ (మహాప్రభ )**
శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి బి యు డి ..అప్ ఈ యాప్‌ను భారత ప్రభుత్వం (డి ఓ టి )రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం. తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా అప్ లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతంలో ఉన్న ఫైబర్ కేబుల్స్,గ్యాస్ పైపులు,నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు. భూగర్భ ఆస్తులకు (పైప్‌లైన్‌లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ ( జీ పి ఆర్ వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరి. గా వివరించారు. భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని ( జి పి ఆర్ ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్, నీటిపారుదల, టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్‌లను సేకరించుకోవాలని. సూచించారు.
: యంత్రాలను (జె సి బి )వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు.
: నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలని
చెప్పారు. అప్రమత్తతలో భాగంగా: తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.
తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,. ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం, ఈ ఈ పి ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

---

**రామాయంపేట టి పి సి సి పల్లె రామచంద్ర గౌడ్ జనగణ కులగలను విభజన 2027 వరకు కంప్లీట్ అవుతుందని పేర్కొన్నారూ**



**రామాయంపేట ఏప్రిల్ 18 మహా ప్రభ**
జనగణన కులగనన సంవత్సరం 2027 సెప్టెంబర్ వరకు కంప్లీట్ అవుతుందని దాని తర్వాత ఓబీసీ రిజర్వేషన్ మహిళా రిజర్వేషన్ కచ్చితంగా సాధించుకుంటామని ప్రతి రాష్ట్రాన్ని కి ఎన్ని ఎంపీ సీట్లు ఎన్ని అసెంబ్లీ సీట్లు పెరుగుతుందా అనేది క్లియర్గా ప్రతి చట్టంలో రూపొందించాలి. చట్టంలో ప్రతి అంశము క్లియర్గా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు

# గవర్నమెంట్ జీవీకే ఈఎంఆర్ఐ అధికారులు ఆకస్మిక తనికి



**గాంధారి, ఏప్రిల్ 18 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా ప్రస్తుతం నడుస్తున్న ఎండ దెబ్బ వల్ల చాలా మంది కి అవగాహన తెలియక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇలా ఎవ్వరికి ఎమ్ జరుగకుండా ముందు జాగ్రత్త గా మన గవర్నమెంట్ జీవీకే కంపెనీ వాళ్ళతో సంప్రదించి జీవీకే లో స్పెషల్ ఇంచార్జి గా ఉన్న గజేందర్, ఆధ్వర్యంలో ఇలాంటి వి జరుగకుండా ముందు జాగ్రత్త ఎలా తీసుకోవాలి తలియపరిచారు. ఇందులో గాంధారి 108,102 అంబులెన్స్ ని ప్రత్యేక అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధర్, కామారెడ్డి జిల్లా ఈఎంఈ తిరుపతి, పాల్గొనడం జరిగింది, అంబులెన్స్ లో ఉన్నటువంటి ప్రతి ఒక్క పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గజేందర్, వడదెబ్బ తగిలిన పేషంట్ కి ఎలాంటి ట్రీట్మెంట్ చేయాలో క్షుణ్ణంగా వివరించారు. అంతేకాకుండా వడదెబ్బ కొలిచే పరికరాన్ని అందించారు. ఈఎంటి టి కమలాకర్, పైలెట్ నరేష్, 102 పైలెట్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యూ టర్న్..

మొదటి తరువాయి

జారీ చేసింది. మే 16 వరకు ఈ నిర్ణయం వర్తిస్తుందని అమెరికా తెలిపింది. అయితే, కొత్తగా చమురు కొనుగోలుపై కాకుండా, ఇప్పటికే సముద్రంపై రవాణాలో ఉన్న చమురును కొనుగోలు చేసేందుకే ఈ అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం ఇండియాకు మేలు చేస్తుంది. ప్రస్తుతం గల్ఫ్ సంక్షోభం కారణంగా చమురు రవాణా నిలిచిపోయింది. హార్ముజ్ జలసంధి తెరిచినప్పటికీ చమురు రావడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం ఇండియాకు చాలా కీలకం. మరోవైపు హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా తగ్గాయి. సగటున బ్యారెల్ చమురు ధర 90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా ఆంక్షలు ఎత్తేసిన నేపథ్యంలో ఇండియా.. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. గతంలోకంటే మూడు రెట్లు చమురును ఇండియా కొనుగోలు చేసినట్లు నివేదికలు తెలుపుతున్నాయి. 5.3 బిలియన్ యూరోల విలువైన చమురు కొనుగోలు చేసినట్లు అంచనా. రష్యా నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేస్తున్న రెండో దేశం ఇండియానే.

## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

మొదటి తరువాయి

ఎగురవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము. అప్పుడు నేను దహనం చేసిన ప్రతిల మంటను వ్యాపించనివ్వండి అని నేను అన్నాను. అదే నిన్న పార్లమెంటులో కూడా మంటలు చెలరేగాయి' అని స్టాలిన్ వీడియోలో అన్నారు. హిళా రిజర్వేషన్ల నెపంతో మోసపూరిత ప్రయత్నాన్ని ప్రతిఘటించిన తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా మహిళలను ఆయన ప్రశంసించారు. అలాగే శుక్రవారం పార్లమెంటులో 50,60 వ దశకాల నాటి పాత డిఎంకెని చూడడం అంటే ఏమిటని అడుగున్న కొంతమంది అపరిపక్వ వ్యక్తులతో 'ఇదే డిఎంకె' చూడండి' అని నేను చెప్పాను. నిన్న మేమ దాన్ని బలంగా చూపించాం అని స్టాలిన్ వీడియో సందేశంలో అన్నారు. పార్లమెంటులో దీనిని ఓడించిన ప్రతి ఒక్కరికీ తాను కత్రుతజ్ఞతలు తెలిపారు. ఇండియా బ్లాక్ పార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. దేశాన్ని విభజించే ప్రయత్నాల కు ఇది భారీ దెబ్బ అని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రతిపక్ష పార్టీల మధ్య పెరుగుతున్న ఐక్యతను ప్రదర్శిస్తోందని ఆయన తెలిపారు. ఇది మోడీ ప్రభుత్వానికి ఆరంభం మాత్రమే. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు 12 ఏళ్లలో తొలిసారిగా పార్లమెంటులో వీగిపోయిందని ఆయన ఎత్తిచూపారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులకు ఈ సందర్భం స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

మొదటి తరువాయి

డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది.
ఉదయం నుంచే ఎండ తీవ్రత విపీతరంగా ఉంటోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుంచి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎండలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్ నినో ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ముఖ్యంగా మే, జూన్ నెలల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే సూచనలు ఉన్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని అధికారులు చెబుతున్నారు.

## చట్ట పరిశీలనకు లోబడే మతాచారాలు!

మొదటి తరువాయి

మతపరమైన ఆచారాలు చట్టపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని కూడా సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశ నిషేధం కేసు విచారణ సందర్భంగా శుక్రవారం తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. మహిళలు శబరిమల ఆలయంలోకి ప్రవేశించకుండా ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ 2018లో ఇచ్చిన తన తీర్పును సుప్రీంకోర్టు సమీక్షిస్తున్నది. శబరిమల ఆలయ సంరక్షణ సమితి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గిరి 10-50 ఏండ్ల మధ్య వయసు గల మహిళలను ఆలయంలోకి అనుమతించకపోవడం అనేది ఎన్నో ఏండ్లుగా అనుసరిస్తున్న ఒక సామూహిక వివేచనగా పేర్కొన్నారు. ప్రతి ఆలయానికి ఒక ప్రత్యేక లక్షణం ఉంటుందని, ఆ లక్షణాలను పరిరక్షించడమే పూజలో భాగమని గిరి తెలిపారు.

## పునర్వికకు పునర్జన్మ

మొదటి తరువాయి

ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా.. చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో పునర్వికను బతికించాలని డొనేషన్స్ పేరుతో మహా యజ్ఞమే జరిగింది. ఎట్టకేలకు ప్రభుత్వం సైతం దిగి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన డోనేషన్‌తో పాటు ప్రభుత్వం సహాయం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు వచ్చారు. ఇంజక్షన్ అమెరికా నుంచి హైదరాబాద్ తెప్పించడానికి సాయం చేశారు. రూ. 16 కోట్లలో రూ. 10 కోట్ల విరాళాలు సేకరించగా.. మిగిలిన రూ.6 కోట్లు సమీకరించారు. పుర్విక భవిష్యత్తుకు సైతం హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె పునర్వికశ్రీ 2025 మే 12న జన్మించింది. పునర్విక ఆరు నెలలైన తన శరీరాన్ని కదిలించలేక పోయింది. దీంతో కంగారు పడిన పేరెంట్స్ సమీప కర్నూలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఆ డాక్టర్ల సిఫార్స్ మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు.. చిన్నారిని పరిస్థితి, రిపోర్ట్సను పూర్తిగా పరిశీలించిన వైద్యులు అరుదైన సమస్యను గుర్తించారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని స్పష్టం చేశారు. అది వెన్నెముకలోని నరాల కణాలను దెబ్బతీసే ఒక జన్యుపరమైన వ్యాధి. ఇది కండరాల బలహీనత, క్షీణతకు దారితీస్తుంది. ఈ వ్యాధి వల్ల నడక, శ్వాస, మింగడం, కదలికలు కష్టమవుతాయి. ఇది తరచుగా పిల్లలలో కనిపిస్తుంది. దీనికి న్యూసినెన్, జో÷-జలెన్స్మా, రిస్డిఎ÷-లామ్ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే.. ఒక్క ఇంజెక్షన్ విలువ రూ. 16 కోట్లు ఉంటుంది. ఆ ఇంజెక్షన్ ద్వారా పునర్విక బతుకుతుందట. ఇక ఆ పాప బతకాలంటే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరమని ఓ ఇన్స్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ గతంలో ఓ వీడియో రిలీజ్ చేశాడు. దీంతో తెలుగు యువత ఒక్కసారిగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం సైతం స్పందించడంతో పునర్విక ప్రాణం నిలబడింది.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

మొదటి తరువాయి

-బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
-ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
-కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
-కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
-13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు



న్యూఢిల్లీ,
మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

మొదటి తరువాయి

-మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉంది
-తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయి
-డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
-అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
-తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్



చెన్నై,
మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

మొదటి తరువాయి

చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# అమ్మలారా.. బిడ్డలారా నన్ను క్షమించండి

మొదటి తరువాయి

దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే. రామ్ మనోహర్ లోహియా స్వప్నాలను సమాజ్‌వాదీ పార్టీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ సంస్కరణలకు ఎప్పుడూ వ్యతిరేకమే. జన్‌ధన్, డిజిటల్ పేమెంట్స్, జీఎస్టీని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును కూడా కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. ఉగ్రవాదం, నక్సలిజం విషయాల్లోనూ కాంగ్రెస్ వైఖరి మర్చిపోలేం. సంస్కరణ పేరు వింటే చాలు.. కాంగ్రెస్ వెంటనే వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు.

## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

మొదటి తరువాయి

బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీశ్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు.

## గెలిచే మ్యాచ్‌లో ఓడిన చెన్నై..

మొదటి తరువాయి

గత మ్యాచు ద్వారా ఐపీఎల్ అరంగేట్రం చేసిన అతడు.. తొలి ఓవర్‌లోనే 3 వికెట్లు తీశాడు. అయితే ఈ మ్యాచులో 3 ఓవర్లలో ఏకంగా 54 పరుగులు సమర్పించుకున్నాడు. కానీ హింగేపై కెప్టెన్ ఇషాన్ నమ్మకం ఉంచి.. బంతి అందించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ.. చివరి ఓవర్‌లో అతడు కేవలం 7 రన్స్ మాత్రమే ఇచ్చాడు. దీంతో సీఎస్కే 184/8కి పరిమితమై 10 రన్స్ త్డాతో ఓడిపోయింది. ఈ ఫలితంతో సన్ రైజర్స్ హైదరాబాద్ మూడో విజయాన్ని నమోదు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్‌ను వెనక్కినెట్టి టాప్-4లో నిలిచింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. ఓ దశలో 5 ఓవర్లు ముగిసే సమయానికి 63/0తో నిలిచిన సన్ రైజర్స్ భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ ఆ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయి.. అనుకున్న దానికంటే స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అభిషేక్ శర్మ (22 బంతుల్లో 59 రన్స్), హెన్రిచ్ క్లాసెన్ (39 బంతుల్లో 59 రన్స్) హాఫ్ సెంచరీలతో రాణించారు.

## రామాయంపేట బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంట తిరుపతిరెడ్డి ఆర్థిక సాయం అందజేత



**రామాయంపేట ఏప్రిల్ 18 మహాప్రభ**
రామాయంపేట పట్టణానికి చెందిన మున్సిపల్ 6 వార్డుకు చెందిన కోనాపురం శ్రీనివాస్. ప్రమాదవశాత్తు చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంట తిరుపతిరెడ్డి గారు మరియు. స్థానిక నాయకుల ద్వారా 5000లరూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూల నరేష్. శ్రీకాంత్ యాదగిరి. ఎండి సల్మాన్ గణేష్ మరుకు భాను. వంశీ. పట్టణ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావును కలిసిన రామాయంపేట కౌన్సిలర్ చౌదరి చరిత



**రామాయంపేట**
**ఏప్రిల్ 18 మహాప్రభ**
మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన చౌదరి సుప్రభాతం చరిత సిద్దిపేట ఎమ్మెల్యే బాజీ మంత్రి కన్య రాష్ట్రాలను రామాయంపేట పట్టణానికి చెందిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు చౌదరి సుప్రభాత రావు . ఆయన కుమార్తె ఐదవ వార్డ్ కౌన్సిలర్ చౌదరి చరిత శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నాం హైదరాబాదులో నాయన నివాసంలో కలిసిన వాళ్ళు యువ నాయకులు పృథ్వి రావు కూడా ఉన్నారు రామాయంపేట ప్రగతి పై ప్రత్యేక చర్చ ఈ వేటిలో మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలున్నారు

## పాపన్నపేటలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



**పాపన్నపేట, ఏప్రిల్18( మహాప్రభ )**
చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు నిరసనగా పాపన్నపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద భాజపా శ్రేణులు కాంగ్రెస్,మిత్రా పక్షాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న చారిత్రక బిల్లును అడ్డుకోవడం తగదని,మహిళా సాధికారతకు కాంగ్రెస్ అడ్డంకిగా మారిందని వారు విమర్శించారు. భాజపా నాయకులు బికొండ రాములు,చంద్రన్న, కిష్టయ్య,భాగేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గోదాం నుండి సరఫరా చేయకుండా, ఇంట్లో అక్రమంగా నిల్వలు.

**-సాహితీ గ్యాస్ ఏజెన్సీపై ప్రత్యేక తనిఖీలు.**
**-సాహితీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహణను తాత్కాలికంగా ద్వారకా గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్కు కస్టడీగా అప్పగింత.**
**-జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్.**



**మెదక్ జిల్లా -18ఏప్రిల్ (మహాప్రభ )**
శనివారం రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ మరియు సివిల్ సప్లైస్ అధికారుల ఆకస్మిక తనిఖీలలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని సాహితీ గ్యాస్ ఏజెన్సీపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్ తెలిపారు.తనిఖీల సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రజలకు సరఫరా చేయవలసిన గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీ గోదాం నుండి సరఫరా చేయకుండా, ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి అనధికారికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించబడిందదాని . ఇది నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడిన అక్రమ చర్యగా పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. ఈ వ్యవహారంపై సివిల్ సప్లైస్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సంబంధిత సాహితీ గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి అక్రమ నిల్వలు, అనధికారిక విక్రయాలు మరెక్కడైనా జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతాము. ఎవరైనా గ్యాస్ సిలిండర్లను ఇళ్లలో నిల్వ ఉంచి అక్రమంగా విక్రయించినట్లయితే తప్పనిసరిగా కేసులు నమోదు చేసి, కఠిన శిక్షలు అమలు చేసి, అవసరమైతే లైసెన్స్ రద్దు చేసే చర్యలు తీసుకుంటాము. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్యాస్ సరఫరా వ్యవస్థలో అంతరాయం లేకుండా ఉండేందుకు సదరు సాహితీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహణను తాత్కాలికంగా ద్వారకా గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్కు కస్టడీగా అప్పగించడం జరిగిందని తెలిపారు.

# “మాటల్లో మహిళా సాధికారత
# ఆచరణలో మహిళల పట్ల నిర్లక్ష్యం

**- బీజేపీ ద్వంద్వ వైఖరి బహిర్గతం”**



**కూకట్పల్లి ,ఏప్రిల్ 18,(మహ ప్రభ)**
దేశంలో మహిళల గౌరవం, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం గురించి గొప్పగా మాట్లాడే బీజేపీ పార్టీ అసలు వ్యవహారంలో మాత్రం పూర్తిగా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదనే విషయం మరోసారి స్పష్టమవుతోంది.దేశ పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం వంటి చారిత్రాత్మక కార్యక్రమానికి దేశపు మహిళ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం, అలాగే అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక వేడుకకు కూడా ఆమెను పక్కన పెట్టడం, మహిళల పట్ల బీజేపీ చూపుతున్న నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణలు. మహిళా సాధికారత గురించి మాటల్లో గొప్పలు చెప్పే ఈ పార్టీ, తమ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎంతమంది మహిళలను ముఖ్యమంత్రులుగా నియమించింది? ఎంతమంది మహిళలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది? అనే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఇది వారి ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది.
కాంగ్రెస్ పార్టీ, దేశంలో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారిని, 141 సంవత్సరాల ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి అధ్యక్షురాలు గా సోనియా గాంధీ గారిని, మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ గారిని, మొట్టమొదటి మహిళా లోక్ సభ స్పీకర్ గా శ్రీమతి మీరా కుమార్ గారిని, వివిధ రాష్ట్రాల్లో మహిళా ముఖ్యమంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది... ఇక ఇప్పుడు చర్చ జరుగుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లు (అసెంబ్లీ, పార్లమెంట్ లో 33% సీట్లు ) ఆలొచనను ముందుతెచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వమే..! ఇంకా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, బీజేపీ పాలనలో ఉన్న “డబుల్ ఇంజన్” రాష్ట్రాల్లోనే మహిళలపై దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మహిళల భద్రతను కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది. ఇలాంటి మహిళా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీ, మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా మొదట్లో వ్యతిరేకించిన పార్టీ కావడం గమనార్హం. ఇది మహిళల అభివృద్ధి పట్ల వారి అసలు ఉద్దేశాలను బయటపెడుతోంది. మహిళల గౌరవం కేవలం రాజకీయ నినాదంగా కాకుండా, నిజంగా ఆచరణలో చూపించాలని మేము బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. మహిళలకు సముచిత ప్రాధాన్యం, భద్రత, అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.
-- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్..

# తెలంగాణ గౌరవంపై దాడి

**-డెలిమిటేషన్ కుట్రలు,**
**మహిళా రిజర్వేషన్ మోసం పై కాంగ్రెస్ రిలే దీక్ష**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18 ( మహ ప్రభ )**
తెలంగాణ గౌరవంపై దాడి ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్లో కాంగ్రెస్ నాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం గమనార్హం. యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షలో మియాపూర్ కాంగ్రెస్ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వచ్చిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇవి కేవలం వ్యక్తిగత వ్యాఖ్యలు కాకుండా, మొత్తం రాష్ట్ర గౌరవంపై దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. డిలిమిటేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ, దక్షిణాది రాష్ట్రాలపై అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. పార్లమెంట్ స్థానాల పునర్విభజన ద్వారా తెలంగాణ వంటి రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. అదేవిధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్తో అనుసంధానం చేసి అమలులో ఆలస్యం చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల సాధికారతపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా దీక్షలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు పమితలు అందజేసి దీక్షను విరమింపజేశారు. ఈ నిరసనలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాదులు పెండెన్సీ తగ్గించాలి

**-న్యాయమూర్తి శ్రీ కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు**





**దేవరకొండ ఏప్రిల్ 18( మహాప్రభ )**
దేవరకొండ న్యాయస్థానంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు తనికి నిమిత్తమై “గౌరవనియులైన నల్లగొండ జిల్లా పోక్సో కోర్ట్ ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు దర్శించారు.సందర్భంగా వారు న్యాయస్థానం ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెట్లను నాటారు. అనంతరం బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లగొండ జిల్లా పోక్సో కోర్ట్ ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు మాట్లాడుతూ న్యాయవాదులు ఈ ప్రాంత పరిధిలోనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని,ఈ ప్రాంతంలోని కక్షిదారులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక న్యాయవాదులు పనిచేసి పెండెన్సి తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో దేవరకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.వి.ఎస్ హరీష్ బాబు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ , దేవరకొండ డి ఎస్ పి శ్రీనివాసరావు, సిఐ వెంకట్ రెడ్డి , బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సన్నాయిల ఉమామహేశ్వర్, వనం జగదీశ్వర్, సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, నెమ్మికంటి గౌరీ శంకర్, ఏ జి పి నెమ్మికంటి రమాశంకర్, ఎండి శోకత్ అలీ, ఇంద్రవరప్రసాద్, ఈ. రవి, సి హెచ్ అశోక్, ఎస్ శ్రీకాంత్, జె ఇద్దయ్య, గణేష్, ఆంజనేయులు, ఏ కృష్ణ, కె సురేష్, బి సాయి, ఎన్ చంద్రశేఖర్, రాజకుమార్, రమేష్, శివ, సూపర్టెండెంట్లు అజార్ అలీ, సరిత, గిరిధర్ మరియు కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు వారు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో యువత అభివృద్ధి సాధించాలి





**కూకట్పల్లి ,ఏప్రిల్ 18, (మహాప్రభ)**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం, సమానత్వ సూత్రాలను ఆదర్శంగా తీసుకుని నేటి చిన్నారులు, యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.
అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత సంఘం అధ్యక్షుడు కలమూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ నర్సింగరావు, అడ్వైజర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా అంబేద్కర్ ఆలోచనలు ఉన్నాయని, అదే దృక్పథంతో భారత రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, ప్రసన్నకుమార్, నరేందర్, మధు, శేఖర్, శివ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏడుకొండల వెంకటేశం ఎన్నిక.



**మల్కాజిగిరి -18 ఏప్రిల్ (మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టీ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ , రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ , టి.కే. శ్రీనివాస్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమక్షంలో, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏడుకొండల వెంకటేశం రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బండారు బిక్షపతి , సలహాదారులు రామచంద్రయ్య , ఈ.ఎన్. అశోక్ , ఉపాధ్యక్షులు ఓదెల చందర్ రావు , కొత్తపల్లి బుచ్చన్న , సాయిలు , వీరేశం , కార్యదర్శులు నాగపూర్ నగేష్ , రాధారపు బిక్షపతి , సహాయ కార్యదర్శులు జిల్లెల శంకరయ్య , కొత్తపల్లి జయసింహ , రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య , ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే. శ్యామ్ కుమార్ , వృత్తిదారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుండాల గోవర్ధన్ , మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి మల్లెల ఉషారాణి , విద్యార్థి విభాగం అధ్యక్షులు ఖమ్మంపాటి సత్యనారాయణ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య , నిమ్మలూరి శ్రీనివాస్ , కార్యనిర్వహక కార్యదర్శులు చందూర్ బాబు , ఆవునూరి రామన్న , అన్నాజీపేట సాయిలు తదితర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో యువత అభివృద్ధి సాధించాలి



**కూకట్పల్లి ,ఏప్రిల్ 18, (మహాప్రభ)**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం, సమానత్వ సూత్రాలను ఆదర్శంగా తీసుకుని నేటి చిన్నారులు, యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత సంఘం అధ్యక్షుడు కలమూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ నర్సింగరావు, అడ్వైజర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా అంబేద్కర్ ఆలోచనలు ఉన్నాయని, అదే దృక్పథంతో భారత రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, ప్రసన్నకుమార్, నరేందర్, మధు, శేఖర్, శివ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి హత్య కేసు నమోదు
### -దర్యాప్తు ప్రారంభం





**కామారెడ్డి ఏప్రిల్ 18 (మహాప్రభ)**
కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కాలనీకి చెందిన లక్ష్మీ అనే మహిళ కుటుంబ వివాదాల నేపథ్యంలో నివసిస్తున్న సమయంలో, ఆమె ఐదేళ్ల కుమారుడు శ్రావణ్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, లక్ష్మీకి ఇద్దరు సంతానం ఉండగా, శ్రావణ్ (5), సమీరా (8)లు. గత కొంతకాలంగా కుటుంబ విభేదాల కారణంగా ఆమె వేరుగా నివసిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో లక్ష్మీ నరసింహులు అనే వ్యక్తితో పరిచయం పెరిగి, అతనితో కలిసి నివసిస్తున్నట్లు తెలిసింది. శనివారం లక్ష్మీ పనిమీద బయటికి వెళ్లిన సమయంలో, ఇంట్లో ఉన్న చిన్నారి శ్రావణ్‌ను లక్ష్మీ నరసింహులు హత్య చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాలుడిని గొంతు పిసికి, నోరు, ముక్కు మూసి, నేలకేసి కొట్టడంతో పాటు కళ్లలో కారంపొడి పోసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై రాజంపేట గ్రామానికి చెందిన బాలుడి బాబాయ్ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో శ్రీరామ్ నగర్ కాలనీలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు పూర్తి వివరాలు వెలికితీసే దిశగా విచారణ కొనసాగిస్తున్నారు.

## మడమడక లో పోషణ పక్షం విజయవంతం
### -సూపర్వైజర్ విజయలక్ష్మి





**దేవరకొండ ఏప్రిల్ 18( మహాప్రభ)**
ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు పోషణ పక్షంలో భాగంగా, మడమడక అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలు ప్రతినిత్యం తీసుకోవాలి అని వివరించారు, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలు సిరి ధాన్యాలతో పాటుగా మన పరిసరాలలో దొరికే కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు తప్పకుండా తీసుకోవాలి అని తెలియజేశారు . అలాగే ప్రతి గర్భిణీ గర్భం ధరించినప్పటి నుంచి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు వేయి రోజుల కాలపరిమితి చాలా ముఖ్యమని తెలిపారు . ఈ వయసులో పిల్లలు ఎక్కువగా రోగాల బారిన పడే అవకాశం ఉంటది, కాబట్టి ఈ వయసులో పిల్లలకు తల్లి పాలతో పాటుగా అనుబంధాహారం తప్పకుండా ఇవ్వాలి అని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చేటువంటి బాలామృతమును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు , మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసులో పిల్లలకు ఆటలు పాటలు కథలు సంభాషణల ద్వారా పిల్లల మెదడు 90 శాతం అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఈ వయసులో పిల్లలకు తల్లిదండ్రులు ఇంటి వద్ద అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ తగినన్ని అవకాశాలు కల్పించాలి అప్పుడే వారి అభివృద్ధి కుంటూ పడకుండా ఉంటుందని వివరించారు . అలాగే డిసిపియు యూనిట్ మెంబర్ అంజలి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, బాల్యవివాహాలు చేయడం ద్వారా తల్లిదండ్రులకు మరియు ప్రోత్సహించే అటువంటి వారికి ఎలాంటి శిక్షలు పడతాయి అని వివరించారు , ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి కావటి అనూష.ఆంజనేయులు. మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఆర్ స్వామి నాయక్, స్కూల్ స్టాప్ అంగన్వాడి టీచర్లు జయమ్మ, ఉషశ్రీ ,ఆయమ్మ మంజుల, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## జనాభా లెక్కల శిక్షణ కార్యక్రమం ప్రారంభం





**తాడ్వాయి ఏప్రిల్ 18 (మహాప్రభ)**
జనాభా లెక్కలు (సెన్సస్) కార్యక్రమం భాగంగా తాడ్వాయి ప్రభుత్వ హై స్కూల్‌లో ఎన్యూమరేటర్స్‌గా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంఆర్వో, ప్రారంభించారు. మొదటి బ్యాచ్‌కు సంబంధించిన శిక్షణ 18-04-2026 నుండి 21-04-2026 వరకు నిర్వహించబడుతుంది. రెండవ బ్యాచ్ శిక్షణ 22-04-2026 నుండి 24-04-2026 వరకు జరుగనుంది. ఈ శిక్షణలో జనాభా లెక్కల సేకరణ విధానం, డేటా నమోదు పద్ధతులు, ప్రభుత్వ మార్గదర్శకాలు వంటి అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించబడుతోంది. కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంఈఓ, ఆర్ఐ, ఏఎస్ఓ తదితర అధికారులు పాల్గొన్నారు. జనాభా లెక్కలు ఖచ్చితత్వంతో నిర్వహించడం దేశ అభివృద్ధికి కీలకమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సైబేజ్ ఆశ ద్వారా ఆశ్రమానికి ఎయిర్ కూలర్లు, వాషింగ్ మెషిన్ పంపిణీ





**గచ్చిబౌలి -18 ఏప్రిల్ (మహాప్రభ)**
మియాపూర్ విద్యా కాలనీలోని వివేకానంద సేవ సంగం ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధులు మరియు అనాథల ఆశ్రమానికి గచ్చిబౌలిలోని సైబేజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ సహాయహస్తం చాచింది. సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమమైన సైబేజ్ ఆశ ద్వారా ఆశ్రమానికి అవసరమైన సౌకర్యాలను అందించింది. ఎండాకాలంలో ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు మరియు పిల్లలు తీవ్ర ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న సైబేజ్ సంస్థ, వారికి ఉపశమనం కలిగించేందుకు 6 ఎయిర్ కూలర్లు మరియు 12 కేజీల సామర్థ్యం గల వాషింగ్ మెషిన్‌ను అందజేసింది. ఈ సామగ్రిని సైబేజ్ సంస్థ సీనియర్ సి ఎస్ ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ అనపురపు ఆశ్రమానికి అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు సుందర్ ప్రసాద్ మాట్లాడుతూ, తమ అవసరాన్ని తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం చేసిన సైబేజ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. సైబేజ్ ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ, అనాథాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలకు చేయూత ఇవ్వడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అనంతరం సైబేజ్ ఉద్యోగులు ఆశ్రమంలోని వృద్ధులతో ముచ్చటించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వారితో కలిసి అంత్యాక్షరి ఆడుతూ కొంత సమయం గడిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైబేజ్ సంస్థ ఉద్యోగులు అనపురపు సురేష్, వెంకట రమణ సాదు, దుర్గ ప్రసాద్ రాథోడ్, తిరుపతి, ఫణి కుమార్, కిరణ్మయి, రాజశ్రీ, శాంత కుమార్, సాయికృష్ణ, సాయిరామ్, సంతోష్, బాపిరాజు, సాయి తదితరులు, అలాగే ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు

## ఎండల వేడి నుంచి ఉపశమనం...
### ఉచిత అంబలి, చలివేంద్రం ప్రారంభం





**తాడ్వాయి ఏప్రిల్ 18 (మహాప్రభ)**
తీవ్ర ఎండలను దృష్టిలో ఉంచుకొని దేవయిపల్లి గ్రామంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీతో పాటు చలివేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో సవిత రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. గ్రామస్తులకు చల్లని తాగునీరు, అంబలి అందుబాటులో ఉంచి ఎండల ప్రభావం నుంచి రక్షణ కల్పించడమే లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా కూలీలు, ప్రయాణికులు, వృద్ధులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వేసవిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సవిత రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ లయన్స్ క్లబ్స్ సమక్షంలో ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్,-18 ఏప్రిల్ (మహాప్రభ)**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహన ఆధ్వర్యంలో భాగ్యనగర్ న్యూ లేబర్ అడ్డా వద్ద హరిహర క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ రవికాంత్ పర్యవేక్షణలో టెక్నీషియన్ జి. రవికుమార్ బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 51 మంది సభ్యులు పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వారికి తగిన జాగ్రత్తలు సూచించబడగా, ప్రజలు ఈ సేవను అభినందించారు.

# TC కార్మికులకు ఘన సన్మానం

--సామాజిక వేత్త శ్రీనివాస్ గౌడ్



**దేవరకొండ ఏప్రిల్ 18 ( మహాప్రభ )**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి దేవరకొండ డిపో ఆర్టీసీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు నాయకులకు ఘనంగా సన్మానం చైర్మన్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ ఓరుగంటి రమేష్ గౌడ్, కోశాధికారి ఆర్ నందు లను మేమంటో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మీ కార్మిక సంఘం సమస్యలపై నిరంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మీకు రావాల్సినటువంటి ప్రభుత్వం నుంచి బెనిఫిట్స్ అందించడంలో మా వంతు కృషి చేస్తామని తెలిపారు. మీరు భవిష్యత్తులో అత్యున్నత పదవులు అధిరోహిస్తూ కార్మిక లోకానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు. పున్న వెంకటేశ్వర్లు భీమగోని శివ డాక్టర్ బాషా చౌహాన్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్‌పై ఆగ్రహం

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**మనోహరాబాద్ ఏప్రిల్ 18,(మహాప్రభ)**



నిన్న పార్లమెంట్ లో నారీశక్తి మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడానికి నిరసిస్తూ, మనోహరాబాద్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం బిజెపి నాయకులు నరేంద్ర మోడీ 33% రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ మరియు ఇండియ కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే ఇందిరాగాంధీ, సోనియా గాంధీ,ప్రియాంక గాంధీలు మాత్రమే డిలిమిటేషన్ సాకుతో ఎక్కడ మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టి బిజెపికి ఎక్కడ క్రెడిట్ ఇస్తారు అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం రానున్న ఎన్నికల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి బూత్ కమిటీ అధ్యక్షులు చిట్టి రాజు, రితీష్, కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు మల్లేష్, సీనియర్ నాయకులు శ్రీకాంత్,కృష్ణ, గిరీష్ తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు రక్షించుకోండి!



**దేవరకొండ మహాప్రభ 18( మహాప్రభ )**
దేవరకొండ నియోజకవర్గం లోని చింతపల్లి లో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ మరియు దానికి కావలసిన చర్యల వివరములు. రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందడానికి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. శనివారం చింతపల్లి మండలంలోని అనాజపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ బుష్పాక అనిత ఆధ్వర్యంలో గ్రామంలోని వాహనదారులకు హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి ఆ గ్రామంలో వాహనదారులతో గ్రామపంచాయతీ ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రతినిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విషయమై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు

## కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్షకు జాతీయ నేతల మద్దతు

- కేంద్రంపై పోరాటం ఉధృతం

**హైదరాబాద్ -18 ఏప్రిల్ (మహాప్రభ)**



రంగారెడ్డి జిల్లా, బాపుఘాట్ వద్ద రైతులకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష పది రోజులుగా కొనసాగుతోంది. భారత్ యూఎస్ ట్రేడ్ డీల్ కు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఈ దీక్షను చేపట్టారు. ఈ రోజు జరిగిన కార్యక్రమానికి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ , స్టాగ్ చైర్మన్ శివసేన రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు అన్యాయం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీనివాస్ రాథోడ్ , భవ్య , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి , ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శులు సంతోష్ గౌడ్ , రవికాంత్ గౌడ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ శుద్ధి కార్యక్రమం

**మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ప్రశంసలు**




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 18 (మహా ప్రభ )**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద నిర్వహించిన శుద్ధి కార్యక్రమాన్ని (జీహెచ్ఎంసీ) శానిటేషన్ విభాగం అధికారులు, స్థానిక ప్రజలు, వాకర్స్ కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ మరియు ఒరాకిల్ వాలంటీర్స్ సంయుక్తంగా చేపట్టిన శుభ్రత చర్యలను హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాకింగ్ ట్రాక్ శుభ్రంగా ఉండటం వల్ల నడకకు వచ్చే వారికి స్వచ్ఛమైన గాలి లభించి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. చెత్తను తొలగించడం ద్వారా దోమలు, ఈగలు వంటి కీటకాలు వ్యాప్తి చెందకుండా ఉండి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుందని చెప్పారు. ట్రాక్‌పై అడ్డంకులు లేకపోవడం వలన వృద్ధులకు ముఖ్యంగా ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. అలాగే శుభ్రమైన పరిసరాలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని, చెరువులో వ్యర్థాలు చేరకుండా ఉండడం వల్ల జీవరాశులు రక్షితంగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ డీఈ శంకర్ గణేష్, ఏఈ బంసి పాటిల్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సమస్యలపై పెరుగుతున్న వినతి పత్రాలు...

-వారం రోజుల్లో ఇద్దరు సెక్రటరీలు, సర్పంచ్ తీరుపై ఎంపీడీవో కు ఫిర్యాదులు...
-నూతన పాలకవర్గం కొలువైన గ్రామ సమస్యల మారని తీరు....
-విచారణ జరిపి నివేదిక ఉన్నత స్థాయి అధికారులకు పంపిస్తున్నాం ఎంపీడీవో రాజేశ్వర్....









**గాంధారి, ఏప్రిల్ 18 (మహాప్రభ)**
పల్లెలే పట్టుకొమ్మలు అంటారు కానీ అలాంటి పల్లెల్లో సమస్యలతో కొట్టుమిట్టాడుతూ చివరికి ఎంపీడీవోకు ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. నూతన పాలకవర్గం ఏర్పడిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ప్రయోజనం ఆశించిన స్థాయిలో జరగడం లేదు.

**గ్రామ సమస్యలపై పెరుగుతున్న వినతి పత్రాలు...**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆ పథకాలు అమలులోకి రావడం ఒకింత కష్టమైనా ఇంకోవైపు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని ఆయాగ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు వినతి పత్రాలు అందిస్తున్నారు.

**వారం రోజుల్లో ఇద్దరు సెక్రటరీలు, సర్పంచ్ తీరుపై ఎంపీడీవో కు ఫిర్యాదులు...**
గాంధారి మండలంలోని కేవలం వారం రోజుల్లోనే ఇద్దరు సెక్రటరీ లు, ఒక సర్పంచ్ పై ఎంపీడీవో రాజేశ్వర్ కు ఫిర్యాదులు అందజేశారు. ప్రజలు ఎంతగానో ఆశించిన నూతన పాలకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని ఉద్దేశంతో పాలకవర్గం లో కొందరు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల్ని తెలుసుకోలేకపోయి వారి సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేయడం లేదు. ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు ఇద్దరు ఒక్క సర్పంచ్ పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ అభివృద్ధికి సహకరించడం లేదని గ్రామస్తులు ఎంపీడీవో ను కలిసి వినతి పత్రం అందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

**నూతన పాలకవర్గం కొలువైన గ్రామ సమస్యల మారని తీరు....**
గ్రామపంచాయతీ పరిధిలో అసలు ఎండాకాలం ఇప్పటికే నీటి సమస్యలు వాటి నిర్మూలనకు ట్యాంకర్లు ఏర్పాటుకు పూర్తి స్థాయిలో అమల్లోకి రాక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే గ్రామ అభివృద్ధికి దోహదపడే సెక్రటరీలు సైతం విధుల్లో అలసత్వం వహిస్తున్నారని దీంతో సమస్యలు తీవ్రమైతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు.

**విచారణ జరిపి నివేదిక ఉన్నత స్థాయి అధికారులకు పంపిస్తున్నాం ఎంపీడీవో రాజేశ్వర్....**
ఇప్పటికీ రెండు గ్రామాల సెక్రెటరీలపై, ఓ తండా సర్పంచ్ పై విచారణ జరుపుతున్నామని దీనికోసం సంబంధిత అధికారి ఎంపీఓ లక్ష్మీ నారాయణ, తో పాటు ఎంపీడీవో రాజేశ్వర్, కూడా క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందజేస్తామని తెలిపారు.

# జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డేతో విస్తృత అవగాహన కార్యక్రమాలు

-హెల్మెట్ పంపిణీ -- ట్రాఫిక్ నియమాలపై చైతన్యం
-"ట్రాఫిక్ రూల్స్ పాటించడం మనందరి బాధ్యత"



**కామారెడ్డి, ఏప్రిల్ 18 (మహాప్రభ):**
ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో »»Arrive Alive" రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లాలో "జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే"ను విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు మరియు ప్రజలకు సుమారు 250 హెల్మెట్లు పంపిణీ చేసి హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, IPS పాల్గొని రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపుపై ప్రజలకు సూచనలు అందించారు. అదేవిధంగా పెద్దకొడుకుగల్, నాగిరెడ్డిపేట్, బీర్కూర్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా హెల్మెట్ పంపిణీతో పాటు ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన డ్రైవ్‌లు నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లు, విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై వివరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, అధిక వేగం, ఓవర్‌లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి కారణాలు ప్రమాదాలకు దారితీస్తాయని అధికారులు హెచ్చరించారు. వాహనదారులకు పువ్వులు అందజేసి సానుకూల సందేశంతో చైతన్యం కల్పించారు. 'జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే" ఉద్దేశ్యం జరిమానాలు విధించడం కాదని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాటు పెంపొందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, IPS తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని పిలుపు



**పెద్దపల్లి, ఏప్రిల్ 18 (మహాప్రభ):**
ఈనెల 20న మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్, కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్, ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మండల, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై సీఎం పర్యటనను సఫలీకృతం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, పలు మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఎలక్ట్రిక్ స్కూటీ కొనాలనుకునేవారికి పండగే! రూ.50 వేల తగ్గింపు



అక్షయ తృతీయ సందర్భంగా ప్రముఖ ఈవీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ భారీ ఆఫర్లతో ముందుకు వచ్చింది. 'ఓలా సోనా వీకెండ్' పేరుతో ప్రత్యేక సేల్‌ను ప్రకటించి, కస్టమర్లకు గరిష్టంగా రూ.50,000 వరకు డిస్కౌంట్లు అందిస్తోంది. ఈ ఆఫర్లు కేవలం శనివారం, ఆదివారం రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం కొత్త ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై రూ.40,000 వరకు ప్రయోజనాలు లభిస్తాయి. అదనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, స్కాపియా ఫెడరల్ బ్యాంక్, ఎస్ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, నూదీజ క్రెడిట్ కార్డులతో చెల్లింపు చేస్తే మరో రూ.10,000 వరకు అదనపు డిస్కౌంట్ పొందొచ్చు.ఆఫర్లలో భాగంగా కొన్ని వాహనాల ధరలను గణనీయంగా తగ్గించారు. ఓలా ఎస్1 ఎక్స్ (2కెడబ్ల్యూహెచ్), రోడ్‌స్టర్ ఎక్స్ (2.5కెడబ్ల్యూహెచ్) ప్రారంభ ధరను కేవలం రూ.49,999గా నిర్ణయించారు. ఇది ఈ సెగ్మెంట్‌లోనే చాలా ఆకర్షణీయమైన ధరగా చెప్పుకోవచ్చు. మరోవైపు రోడ్‌స్టర్ ఎక్స్ ప్లస్ 9.1పై ఏకంగా రూ.50,000 డిస్కౌంట్ ప్రకటించారు. దీంతో ఈ హై-ఎండ్ మోడల్‌ను రూ.1,39,999కే కొనుగోలు చేసే అవకాశం లభిస్తోంది. అదనంగా ఈ ఆఫర్ కింద కొనుగోలు చేసిన వాహనాలకు 8 సంవత్సరాల బ్యాటరీ వారంటీ ఇవ్వడం కంపెనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా ఈ రెండు రోజుల్లో వాహనం కొనుగోలు చేసిన వినియోగదారుల్లో ఒకరికి లక్కీ డ్రా ద్వారా 'ఓలా సోనా స్పెషల్ ఎడిషన్' వాహనం బహుమతిగా అందించనున్నారు. అలాగే 4680 భారత్ సెల్‌తో రూపొందించిన రోడ్‌స్టర్ ఎక్స్ ప్లస్ 9.1 మోడల్ కొనుగోలు గడువును కూడా కంపెనీ పొడిగించింది. మొత్తంగా చూస్తే అక్షయ తృతీయ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ తీసుకొచ్చిన ఈ ఆఫర్లు ఎలక్ట్రిక్ వాహనాలు కొనాలనుకునే వారికి మంచి అవకాశంగా మారాయి. తక్కువ ధరలో అధునాతన ఫీచర్లతో వాహనం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది సరైన సమయమని చెప్పవచ్చు.

## తగ్గిన బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతంటే..?

గత కొంతకాలంగా సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న పసిడి ధరలు శనివారం స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో చోటుచేసుకున్న పరిణామాల వల్ల దేశీయంగా బంగారం ధరల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా వివాహాల సీజన్ నడుస్తున్న తరుణంలో ఈ ధరల తగ్గుదల కొనుగోలుదారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. హైదరాబాద్‌లో ఇవాళ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 మేర తగ్గింది. ప్రస్తుతం రూ.1,54,190 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా ఆభరణాల తయారీలో ఎక్కువగా ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.10 తగ్గి.. ప్రస్తుతం రూ.1,41,340 వద్ద స్థిరపడింది. అటు విజయవాడ, వైజాగ్‌లలోనూ ఇవే ధరలు ఉన్నాయి. గడచిన కొన్ని రోజులతో పోలిస్తే ఈ తగ్గుదల చాలా స్వల్పమే అయినప్పటికీ, పెరుగుదల ఆగిపోవడం విశేషం.బంగారం బాటలో వెండి బంగారంతో పాటే వెండి ధర కూడా తగ్గుదల బాట



పట్టింది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధరపై రూ.100 తగ్గింది. దీంతో కిలో వెండి రూ. 2,74,900గా ఉంది. మరోవైపు విజయవాడ, వైజాగ్‌లోనూ వెండి ధరలు హైదరాబద్‌తో సమానంగా ఉన్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వెండికి డిమాండ్ కొనసాగుతున్నప్పటికీ, అంతర్జాతీయంగా ధరలు తగ్గడం వల్ల స్థానిక మార్కెట్లోనూ ప్రభావం కనిపించింది.దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో బంగారం ధరలు కాస్త తక్కువగానే ఉన్నాయని చెప్పవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం రూ.1,54,340 గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,41,490గా ఉంది. హైదరాబాద్‌తో పోలిస్తే ఢిల్లీలో వెండి ధర తక్కువగా ఉంది. ప్రస్తుతం కిలో వెండి రూ.100 తగ్గి రూ.2,64,900గా ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర అత్యధికంగా రూ.1,55,010 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,090గా ఉంది. బెంగళూరు, ముంబైలలో మాత్రం హైదరాబాద్‌తో సమానంగా రూ.1,54,190 వద్ద ధరలు స్థిరంగా ఉన్నాయి. పన్నులు, రవాణా ఖర్చుల కారణంగా ఒక్కో నగరంలో ధరల్లో స్వల్ప తేడాలు కనిపిస్తాయి.

## స్మార్ట్‌ఫోన్లకు తగ్గుతున్న ఆదరణ

**న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్లకు డిమాండ్ పడిపోతున్నది. సరఫరా వ్యవస్థలో నెలకొన్న ఇబ్బందులు, డిమాండ్ గణనీయంగా పడిపోవడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికం(జనవరి-మార్చి మధ్యకాలంలో) స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు మూడు శాతం తగ్గాయని కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గడిచిన ఆరేండ్లలో ఒక త్రైమాసికంలో ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారని పేర్కొంది.దేశీయ స్మార్ట్‌ఫోన్ల మార్కెట్ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నదని, భవిష్యత్తులో ఇది ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయని కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ డైరెక్టర్ తరుణ్ పాఠక్ తెలిపారు. మొత్తంమీద ఈ ఏడాదిలో స్మార్ట్‌ఫోన్ల మార్కెట్ 10 శాతం పడిపోనున్నట్టు ఆయన అంచనావేస్తున్నారు. ద్రవ్యోల్బణ గణాంకాలు పెరుగుతుండటం, మరోవైపు చిప్‌ల కొరత అధికమవుతుండటం కూడా మరో కారణమన్నారు.




## ఐపీఎల్ 2026 ఫైనల్ వేదిక ఫిక్స్..

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌కు ఏ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందనే ఉత్కంఠకు దాదాపు తెరపడింది. ఫైనల్ మ్యాచ్ వేదిక గురించి అధికారిక ప్రకటన రాకముందే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టాడు. ఈ ఏడాది జరిగే ప్రతిష్టాత్మక టైటిల్ పోరుకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు అతడు స్పష్టం చేశాడు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ ఏడాది ఐపీఎల్ షెడ్యూల్‌ను రెండు దశల్లో విడుదల చేసిన విషయం క్రీడాభిమానులకు తెలిసిందే. అయితే, ప్లేఆఫ్స్ తో పాటు ఫైనల్ మ్యాచ్‌ల వేదికలను బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, శనివారం మధ్యాహ్నం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ చేసిన వ్యాఖ్యలు ఫైనల్ వేదికపై పూర్తి స్పష్టతనిచ్చాయి. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూ ఐకానిక్ గ్రీన్ జెర్సీ ధరించి టాస్ కోసం వచ్చిన పాటిదార్ మాట్లాడుతూ.. "చిన్నస్వామి స్టేడియాన్ని మాకు ఎవరూ బద్దలు కొట్టలేని కోటగా మార్చేందుకు చాలా ప్రణాళికలు రచించాం. ఈ ఏడాది ఫైనల్ మ్యాచ్ ఇక్కడే జరగనుందని మాకు ముందే తెలుసు. అందుకే మా సొంత మైదానంలో జరిగే అన్ని




మ్యాచ్‌లలో తప్పక గెలవాలని బరిలోకి దిగుతున్నాం" అని ఎంతో ధీమాగా చెప్పాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ.. తమ సొంత అభిమానుల మధ్య టైటిల్‌ను కాపాడుకునే అద్భుతమైన అవకాశం దక్కించుకోనుంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో ఆడుతున్న ఆర్సీబీ ఈ సీజన్‌లో అన్ని విభాగాల్లోనూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటివరకు వారు ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఏకంగా నాలుగు అద్భుత విజయాలు నమోదు చేసి తమ సత్తా చాటింది. ఇందులో ముఖ్యంగా మూడు విజయాలు తమ సొంతగడ్డ చిన్నస్వామి స్టేడియంలోనే రావడం విశేషం. సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ లాంటి అత్యంత బలమైన జట్లపై ఆర్సీబీ ఘన విజయాలు సాధించింది. ఆటగాళ్లంతా సమష్టిగా రాణిస్తుండటంతో తమ హోమ్ గ్రౌండ్‌లో విజయపరంపరను కొనసాగిస్తామని పాటిదార్ గట్టి నమ్మకంతో ఉన్నాడు. ప్రస్తుత లీగ్ దశలో ఆర్సీబీకి చిన్నస్వామి స్టేడియంలో మరో రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్, కేఎల్ రాహుల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్లతో ఆర్సీబీ తలపడనుంది. ఆ తర్వాత తమ ఖాతాలో ఉన్న మిగిలిన రెండు హోమ్ మ్యాచ్‌లను ఆర్సీబీ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆడనుంది. రాయ్‌పూర్ వేదికగా పటిష్టమైన ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లతో బెంగళూరు అమీతుమీ తేల్చుకోనుంది. మొత్తానికి పాటిదార్ చేసిన తాజా వ్యాఖ్యలతో ఫైనల్ వేదికపై బీసీసీఐ అధికారిక ప్రకటన చేయడం ఇక లాంఛనమే అని క్రీడా విశ్లేషకులు, అభిమానులు భావిస్తున్నారు.

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన టిమ్ డేవిడ్..




ఢిల్లీ క్యాపిటల్స్‌తో సొంత వేదిక బెంగళూరులో జరుగుతున్న ఐపీఎల్ లీగ్ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు రాణించారు. కఠినమైన పిచ్ కండీషన్‌లో ఆర్సీబీ బ్యాటర్లు 180 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు మోస్తరు టార్గెట్ ఇచ్చారు. చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు జట్టు గత 6 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడలేదు. తాజా మ్యాచులో బెంగళూరు ఆటగాళ్ళు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ కేవలం 26 పరుగులు చేశాడు. అయితే ఒక చారిత్రాత్మక రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు, ఫిల్ సాల్ట్ ఒక బలమైన అర్ధ సెంచరీ సాధించాడు, కానీ రన్ మేషిన్ విరాట్ కోహ్లీ ఫ్లాప్ అయ్యాడు.టిమ్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో 17 బంతులు ఆడి 26 పరుగులు మాత్రమే చేశాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. బంతుల పరంగా టిమ్ డేవిడ్ ఐపీఎల్ లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన 2వ బ్యాటర్‌గా నిలిచాడు. డేవిడ్ 560 బంతుల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. ఆర్సీబీ బ్యాటర్ కంటే ముందు 545 బంతుల్లో వెయ్యి పరుగులు ఆండ్రీ రస్సెల్ ఉన్నాడు. ట్రావిస్ హెడ్ 575 బంతుల్లోనే వెయ్యి పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ సైతం 575 బంతుల్లో, హెన్రిచ్ క్లాసెన్ 594 బంతుల్లో 1000 రన్స్ సాధించి టాప్ 5 లో నిలిచారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసం సృష్టించాడు. 38 బంతుల్లో 63 పరుగులతో అర్ధ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ కేవలం 19 పరుగులు, 18 పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా త్వరగా ఔటయ్యాడు. కెప్టెన్ పాటిదార్ కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఒకానొక స్టేజీలో బెంగళూరు 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులతో ఉంది. భారీ స్కోరు ఖాయమని భావిస్తున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు విజృంభించారు. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చివరి 7 ఓవర్లలో బెంగళూరు జట్టు కేవలం 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. అదే సమయంలో 4 వికెట్లు కూడా కోల్పోవడంతో బెంగళూరు జట్టు 200 పరుగులు మార్క్ దాటలేకపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు కెప్టెన్ అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, లుంగి ఎంగిడి తలో 2 వికెట్లు తీశారు. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

## ఆర్సీబీని 6 వికెట్ల తేడాతో ఓడించిన డీసీ

**--చివరి ఓవర్‌లో 2 సిక్స్‌లు, ఒక ఫోర్ కొట్టిన మిల్లర్**

**-ఉత్కంఠ పోరులో ఢిల్లీని గెలిపించిన మిల్లర్**

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ మూడో విజయాన్ని సాధించింది. శనివారం బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచులో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 176 పరుగుల లక్ష్యాన్ని మరో బంతి మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. ఈ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచులో చివరి రెండు బంతుల్లో రెండు రన్స్ చేయలేక.. జట్టు ఓటమికి కారణమైన డేవిడ్ మిల్లర్ .. తాజా మ్యాచులో దానికి బదులు తీర్చుకున్నాడు. చివరి 4 బంతుల్లో 13 పరుగులు అవసరం కాగా.. 6, 6, 4 కొట్టి మ్యాచ్ ముగించాడు.ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 175 పరుగులు స్కోరు చేసింది. ఫిల్ సాల్ట్ 38 బంతుల్లో 63 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం



ఛేజింగ్ ప్రారంభించిన ఢిల్లీకి ఆదిలోనే షాక్ తగిలింది. పథుమ్ నిస్సాంక, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వీ సింగిల్ డిజిట్‌కే ఔట్ అయ్యారు. దీంతో 18 పరుగులకే ఢిల్లీ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో కేఎల్ రాహుల్ (34 బంతుల్లో 57 రన్స్), ట్రిస్టన్ స్టబ్స్ (47 బంతుల్లో 60 నాటౌట్) ఆదుకున్నారు.ఇక చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి 15 రన్స్ అవసరం అయ్యాయి. తొలి బంతికే లెగ్ బై రూపంలో ఒక రన్ వచ్చింది. ఆ తర్వాత ట్రిస్టన్ స్టబ్స్ సింగిల్ తీశాడు. అప్పటికి ఇంకా 4 బంతుల్లో 13 రన్స్ అవసరం. ఈ సమయంలో డేవిడ్ మిల్లర్ వరుసగా 6, 6, 4 కొట్టి మరో బంతి ఉండగానే మ్యాచ్ ముగించాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ అనుకున్నట్లుగా ముగించలేకపోయిన అతడు.. ఈ మ్యాచ్‌లో మాత్రం జట్టును విజయతీరాలకు చేర్చాడు.కాగా ఐపీఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ - గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ ఫ్యాన్స్ ఫుల్ టెన్షన్ తీసుకొచ్చింది. ఆఖరి బంతి వరకూ ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 1 పరుగు తేడాతో గెలిచింది. రెండు బంతులకు 2 పరుగులు చేయాల్సి రావడం.. స్ట్రయికింగ్‌లో డేవిడ్ మిల్లర్ ఉన్నప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్ ఓడిపోవడంతో స్టేడియం మొత్తం నిశ్శబ్దమయింది. మిల్లర్ కూడా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒంటరిగా కూర్చుని బాధపడ్డాడు. తాజాగా జట్టును గెలిపించి నవ్వాడు.




# రవిబాబు 'రేజర్' ట్రైలర్ విడుదల..

## మే 8న థియేటర్లలోకి రానున్న యాక్షన్ థ్రిల్లర్!

టాలీవుడ్ విలక్షణ నటుడు, దర్శకుడు రవిబాబు స్వీయ దర్శకత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తూ రూపొందించిన చిత్రం 'రేజర్'. ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. క్రైమ్ మరియు యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్‌ను చూస్తుంటే.. ఈ చిత్ర కథాంశం ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఓ వ్యక్తి శక్తివంతమైన రాజకీయ మరియు నేర వ్యవస్థతో చేసే పోరాటం చుట్టూ తిరుగుతుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రవిబాబు అత్యంత భయంకరంగా, రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచేశారు. 'జీబర్‌అఎవ షఅశ్రీశ్రీ ఎవ ఎతీఙ్ఖశ్రీ' అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా ట్రైలర్‌లోని యాక్షన్ సన్నివేశాలు చాలా ఉద్వేగభరితంగా మరియు హింసాత్మకంగా ఉండబోతున్నాయని స్పష్టమవుతోంది. గతంలో 'అవును', 'నచ్చావులే' వంటి వైవిధ్యమైన చిత్రాలను అందించిన రవిబాబు, ఈసారి కూడా ఒక సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారు. మరోవైపు ఈ చిత్రం విడుదల తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. మే 8వ తేదీ రవిబాబు తండ్రి, దివంగత ప్రముఖ నటుడు చలపతిరావు గారి జయంతి కావడంతో, ఆయన జ్ఞాపకార్థం అదే రోజున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ చిత్రాన్ని సురేష్ బాబు సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ మరియు సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. రవిబాబు దర్శకత్వం వహించడమే కాకుండా కథను కూడా ఆయనే అందించారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్. రాజేష్ సంగీతం అందించగా, చరణ్ మాధవనేని ఛాయాగ్రాహకుడిగా, సతీష్ పొలోజు యాక్షన్ కొరియోగ్రఫర్‌గా వ్యవహరించారు. వేసవి కానుకగా విడుదలవుతున్న ఈ 'రేజర్' బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి.

# ఆకట్టుకుంటున్న 'పతి పత్నీ ఔర్ వో డో' ఫస్ట్ లుక్ పోస్టర్

## ముగ్గురు భామల మధ్య ఆయుష్మాన్..




బాలీవుడ్ విలక్షణ నటుడు ఆయుష్మాన్ ఖురానా కథానాయకుడిగా రూపొందుతున్న 'పతి పత్నీ ఔర్ వో డో' (్రఘ్ఖ్రుఘ్అఅాఖబతీ ఔశీష్ట్ర ఇశీ) చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. శనివారం మేకర్స్ ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు, విడుదల తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు. 2019లో కార్తీక్ ఆర్యన్ హీరోగా వచ్చి సూపర్ హిట్ సాధించిన 'పతి పత్నీ ఔర్ వో' చిత్రానికి ఇది సీక్వెల్‌గా రాబోతుంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ఆయుష్మాన్ ఖురానా 'ప్రజాపతి పాండే' అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఖాకీ యూనిఫాంలో ఉన్న ఆయన, ఒక బంగారు రంగు నెట్‌లో చిక్కుకుని భయంతో ఉండగా, పక్కనే ఒక పెద్ద చిరుతపులి ప్రశాంతంగా కూర్చుని ఉండటం పోస్టర్‌పై ఆసక్తిని రేకెత్తిస్తోంది. "శికారీ ఖుద్ హోగయా శికార్! (వేటగాడే స్వయంగా వేటగా మారాడు) అంటూ ఆయుష్మాన్ ఈ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్టులో ఆయుష్మాన్ సరసన సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బి ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. వీరి ముగ్గురి వలన ప్రజాపతి పాండే జీవితం ఎలాంటి గందరగోళంలో పడింది అనే అంశంపై ఈ చిత్రం ఉండబోతోంది. టీ-సిరీస్ మరియు బి.ఆర్. స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్ వచ్చే ఏడాది మే 15, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో వచ్చిన మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, ఇప్పుడు ఆయుష్మాన్ తన మార్క్ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తారో అని బాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



# విడాకుల తర్వాత హన్సిక ఎమోషనల్ కామెంట్స్..

## రాంగ్ ట్రైన్ ఎక్కితే వెంటనే దిగిపోవాలి

సినీ పరిశ్రమలో విడాకులు, బ్రేకప్స్ ఇప్పుడు సాధారణమవుతున్న నేపథ్యంలో ప్రముఖ నటి హన్సిక మోత్వానీ వ్యక్తిగత జీవితం మరోసారి చర్చనీయాంశంగా మారింది. భర్త సోహైల్ ఖతురియాతో విడాకులు తీసుకున్న తర్వాత తొలిసారిగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆమె, తన వైవాహిక జీవితం, తీసుకున్న నిర్ణయం, మానసిక పరిస్థితి గురించి ఓపెన్‌గా మాట్లాడారు. చిన్న వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టిన హన్సిక, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో దేశముదురు సినిమాతో ఎంట్రీ ఇచ్చి, "కందిరీగ", "బిల్లా", "మస్కా", "కంత్రీ", "దేనికైనా రెడీ" వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఒక దశలో తమిళ స్టార్ హీరో శింబుతో ప్రేమలో ఉండి, తర్వాత బ్రేకప్ అయిన విషయం తెలిసిందే. కాలక్రమంలో కెరీర్‌లో కొంత వెనుకబడిన హన్సిక, వ్యక్తిగత జీవితంలో స్థిరపడాలని నిర్ణయించుకుని తన చిన్ననాటి స్నేహితుడు సోహైల్ ఖతురియాతో వివాహం చేసుకుంది. అయితే పెళ్లి తర్వాత కొద్ది కాలానికే ఇద్దరి మధ్య మనస్పర్ధలు నెలకొన్నట్లు వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఫోటోలు డిలీట్ చేయడం, వేర్వేరుగా కనిపించడం వంటి అంశాలు ఈ వార్తలకు బలం చేకూర్చాయి. చివరకు పరస్పర అంగీకారంతో ఇద్దరూ విడాకులు తీసుకున్నట్లు ప్రకటించారు. తాజా ఇంటర్వ్యూలో హన్సిక మాట్లాడుతూ, "ప్రస్తుతం నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఒంటరిగా ఉండటం నాకు ఇష్టం. నా వాళ్లతో సమయం గడపడం, నాకు నచ్చినట్లుగా జీవించడం చేస్తున్నాను. ఎవరికీ జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదు. విడాకులు తీసుకున్నందుకు నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. రాంగ్ ట్రైన్ ఎక్కామనిపిస్తే వెంటనే దిగిపోవడం మంచిది" అని అన్నారు. మీడియాలో వస్తున్న వార్తలపై స్పందిస్తూ, ప్రజలకు కావాల్సింది హెడ్‌లైన్స్, క్లిక్‌బైట్స్. నా గురించి ఎన్నో కథనాలు వచ్చాయి. కానీ నేను ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు, ఇవ్వను కూడా. నా జీవితం గురించి ప్రజల అభిప్రాయాల కంటే నా ఆరోగ్యం, నా సంతోషమే ముఖ్యం అని స్పష్టం చేశారు. విడాకుల సమయంలో తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులను గుర్తుచేసుకుంటూ, "నా తల్లి, సోదరుడు ఈ కష్టకాలంలో నాకు ఎంతో సహాయం చేశారు. నేను తీసుకున్న ప్రతి నిర్ణయానికి వారు మద్దతుగా నిలిచారు" అని తెలిపారు. అలాగే తన మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టినట్లు, థెరపీ తీసుకున్నట్లు కూడా వెల్లడించారు. గత రెండేళ్లు నా జీవితంలో చాలా ముఖ్యమైనవి. ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. ఎలాంటి పరిస్థితినైనా ఎలా ఎదుర్కోవాలో అర్థమైంది. ఇద్దరి మధ్య జరిగే విషయాన్ని మూడో వ్యక్తి పూర్తిగా అర్థం చేసుకోలేడు అని హన్సిక అన్నారు.



# శౌర్యువ్ దర్శకత్వంలో .... విజయ్ కొత్త ప్రాజెక్ట్

ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇపుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజంద్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com